క్లుప్తంగా

బీజేపీ నుంచి బీఎస్పీలోకి



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో భోజారెడ్డి

భైంసాటౌన్: ముధోల్‌కు చెందిన బీజేపీ నేత బద్దం భోజారెడ్డి బీఎస్పీలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం పని చేసినా టికెట్ కేటాయించలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఎస్పీలో చేరినట్లు భోజారెడ్డి పేర్కొన్నారు.

శాంతిభద్రతల రక్షణకు సహకరించాలి

భైంసాటౌన్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పట్టణ సీఐ ఎల్. శ్రీను అన్నారు. పట్టణంలోని ఎన్‌బీ కాలనీలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన ధ్రువపత్రాల్లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

108లో ప్రసవం, తల్లీబిడ్డ క్షేమం

ఖానాపూర్: కడెం మండలం కల్లెడ గ్రామానికి చెందిన మమత అనే గర్భిణి 108లో ప్రసవించగా తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున మమతకు పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం ఇచ్చారు. పైలెట్ రాకేశ్, ఈఎంటీ కృష్ణ కల్లెడకు వెళ్లి ఆమెను తీసుకొస్తుండగా లక్ష్మీపూర్ వద్ద నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో సిబ్బంది వాహనంలోనే ప్రసవం చేయగా ఆడశిశువుకు జన్మనిచ్చింది. వారిని ఖానాపూర్ ఆసుపత్రికి తరలించారు.

ఎఫ్ఎస్‌టీ పర్యటన

ఖానాపూర్: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్ టీం సభ్యులు ముమ్మరంగా పర్యటిస్తున్నారు. మంగళవారం మండలంలోని తర్లపాడ్, సత్తనపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎఫ్ఎస్‌టీ టీం ఇన్‌చార్జి చంద్రశేఖర్, రాంచందర్, పోశెట్టి తదితరులు ఉన్నారు.

ఎన్‌సీడీపై వైద్యసిబ్బందికి శిక్షణ

కడెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నాన్ కమ్యూనికేబుల్ డీసీజ్(ఎన్‌సీడీ)పై మంగళవారం కడెం, దస్తురాబాద్, పెంబి పీహెచ్‌సీల వైద్య సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. షుగర్, క్యాన్సర్, తదితర నాన్ కమ్యూనికేబుల్ డీసీజ్ ఆన్‌లైన్ స్క్రీనింగ్ పై శిక్షకులు విమల, ముత్యం శిక్షణనిచ్చారు. మూడు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

దస్తురాబాద్: పార్టీ అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సిరుప సంతోష్ మంగళవారం తెలిపారు. ఆయన వెంట మండలంలోని మున్యాల, మున్యాలతండాకు చెందిన 200మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ముకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

కాంగ్రెస్‌లో చేరిక

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన పలువురు మంగళవారం జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు అట్ల రవీందర్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, సిరిపురం నగేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన ఎంజలి రాజేందర్, సంగెం పెద్దులు, మొగ్గం ప్రసాద్, సంగెం సాయిరాం, బైండ్ల భాస్కర్, బైండ్ల జాన్, బైండ్ల నాగన్న కాంగ్రెస్‌లో చేరారు. పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్, మాచాపూర్ గ్రామాలకు చెందిన పలువురు మంగళవారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లాపూర్ సర్పంచ్ రవి, శంకర్, రఘు, అశోక్, ముత్యం, దిలీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీవో, ఏపీవోలకు శిక్షణ

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ విధులు నిర్వహించే 411 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు తహసీల్దార్ పరిమళ్‌భౌమిక్, ఎంఈవో మధుసూదన్ పర్యవేక్షణలో శిక్షణ కొనసాగింది. కేంద్రాన్ని ఉట్నూర్ ఆర్డీవో జీవారెడ్డి సందర్శించారు.

ఆర్ఎంవోకు సన్మానం

ఖానాపూర్: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ వేణుగోపాలకృష్ణ మంగళవారం మండలంలోని సుర్జాపూర్ లక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో పూజలు చేశారు. మండలంలోని మస్కాపూర్‌కు చెందిన వేణుగోపాలకృష్ణ ఇటీవల ఉత్తమ వైద్యాధికారిగా, కళాకారునిగా పురస్కారాలు అందుకోగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

బెల్టుదందాపై ఉక్కుపాదం

- అక్రమ మద్యం అమ్మకాలపై ఎక్సైజ్, పోలీసుల నజర్
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిబంధనలు మరింత కఠినతరం
- దాడులు చేస్తూ.. పలువురి బైండోవర్
- లబోదిబోమంటున్న మందుబాబులు



ఖానాపూర్: గోసంపల్లిలో బెల్ట్‌షాప్‌లో పోలీసులు పట్టుకున్న మద్యం

ఖానాపూర్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారం కట్టడికి మరింత పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో బెల్టుషాపులు, గుడుంబా స్థావరాలపై దాడులు చేస్తూ.. నిబంధనలు అతిక్రమించిన వారిపై కొరడా ఝుళిపిస్తున్నారు. మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు నేరచరిత్ర ఉన్నవారిని బైండోవర్ చేస్తున్నారు. దీంతో మద్యం విక్రయాలకు చెక్‌పడుతోంది. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఎస్ఎస్‌టీటీంలతో పాటు మండలాలు, గ్రామాల్లో ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ బృందాలు విస్తృతంగా పర్యటిస్తున్నాయి. ఎన్నికల వేళ ఆయా పార్టీల కార్యకర్తలు రోజంతా ప్రచారం చేసి రాత్రి తాగేందుకు మద్యం అందుబాటులో లేకపోవడంతో మందుబాబులు పట్టణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లోని వైన్‌షాప్‌ల వద్ద మద్యం కొనేందుకు క్యూ కడుతున్నారు.

ఎన్నికల వేళ వరుస దాడులు..

మండలంలోని గోసంపల్లె, బీర్నంది, కొత్తపేట్ తదితర గ్రామాల్లో కొద్దిరోజులుగా పోలీస్, ఎక్సైజ్ అధికారులు బెల్ట్‌షాప్‌లు, గుడుంబా స్థావరాలు, అక్రమ సారా దుకాణాలపై దాడులు చేస్తున్నారు. దాడుల్లో పట్టుబడిన మద్యాన్ని సీజ్ చేసి పలువురిపై కేసులు నమోదు చేశారు. గతంలో కేసులున్న వారిని హెచ్చరించి పలువురిని బైండోవర్ చేస్తూ మద్యం కట్టడికి చర్యలు చేపడుతున్నారు.

ఎన్నికల కోడ్ తర్వాత పట్టుబడిన మద్యం వివరాలు..

ఖానాపూర్ మండలంలోని కొత్తపేట్, దిలావర్‌పూర్, నడింపల్లె, పాతఎల్లాపూర్ గ్రామాల్లోని బెల్ట్ షాపులతోపాటు గుడుంబా స్థావరాలు, అక్రమ మద్యం నిర్వహణపై ఎక్సైజ్ సీఐ సంపత్‌కృష్ణ, ఎస్సై రవి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ నెల 11న మండలంలోని గోసంపల్లె గ్రామంలో పోలీసులు దాడులు చేసి రూ.లక్ష విలువైన 193 లీటర్ల మద్యం సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేశారు. మస్కాపూర్‌లో బెల్ట్‌షాప్‌పై రూ.11,860 విలువైన మద్యం సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేశారు. ఈనెల 16న బీర్నందిలో ఓ బెల్ట్‌షాప్‌పై దాడి చేసి రూ.16,170 విలువైన మద్యం సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేశారు. ఈనెల 27న పాత ఎల్లాపూర్‌లో లైసెన్స్ లేని కల్లు స్థావరంపై దాడి చేసి నలుగురిపై కేసులు నమోదు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించబోం



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోం. ఎన్నికలకోడ్ వచ్చినప్పటి నుంచి రూ.2,64,448 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నాం. 25 కేసులు నమోదు చేయడంతోపాటు 26మందిని బైండోవర్ చేశాం.

– మోహన్, సీఐ, ఖానాపూర్

ఘనంగా ఐక్యత దినోత్సవం

ఖానాపూర్: పట్టణంలోని బర్కత్‌పుర అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

జామ్ గ్రామంలో..

సారంగాపూర్: మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకుల విద్యాలయంలో మంగళవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తొలి ఉపప్రధాని వల్లాభాయి పటేల్ జయంతి సందర్భంగా..వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పటేల్ దార్శనికతను ముందుకు తీసుకెళ్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాకల్యాణి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సుప్రియ, ఫాతిమా, సిబ్బంది ఉన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, పాఠశాల సిబ్బంది

కుంటాల: మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వారసుల ప్రచారం



ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఖానాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేశ్ తనయుడు రితీశ్



సోన్: జాఫ్రపూర్‌లో కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరుతున్న శ్రీహరిరావు కూతురు మాధురి

ఖానాపూర్: నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించేందుకు రాజకీయ అనుభవం కల్గిన బీజేపీ అభ్యర్థి రమేశ్ రాథోడ్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన తనయుడు రితీశ్‌రాథోడ్ అన్నారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారి వెంట ఆకుల శ్రీనివాస్, సంతోష్, అనిల్‌రావు, మనోజ్, పరమేశ్వర్‌గౌడ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

సోన్: నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరిరావును గెలిపించాలని ఆయన కూతురు న్యాయవాది మాధురి అన్నారు. మంగళవారం సోన్ మండలంలోని జాఫ్రపూర్ గ్రామంలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజా సమస్యల పరిష్కారం

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన యువసేన యూత్, రెబల్‌స్టార్ యూత్, గరుడయూత్, హల్‌చల్ యూత్, శ్రీరామ్ యూత్ సభ్యులతోపాటు కాంగ్రెస్, బీజేపీకి చెందిన 100 మంది మహిళలు సత్యానారాయణగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మామడ మండలం పులిమడుగుకు చెందిన పలువురు, జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మీవాడకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘ నాయకులు పోలిశెట్టి శ్రీకాంత్ బీఆర్ఎస్‌లో చేరారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సుభాష్‌రావు, దేవరకోట ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ గెలిపిస్తే.. మరింత అభివృద్ధి

భైంసాటౌన్: బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే.. మరింత అభివృద్ధి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పట్టణస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ హయాంలో అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. నవంబర్ 3న పట్టణంలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో మురళీగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ జెకె పటేల్, మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు పి.కృష్ణ, ఆసిఫ్, పట్టణాధ్యక్షుడు ఫారూక్, తోట రాము, కార్యకర్తలు తదితరులున్నారు.

కడ్తాల్‌లో 'ఏలేటి' సతీమణి ప్రచారం

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవితారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బీజేపీ గెలిస్తేనే నిర్మల్ అభివృద్ధి సాధ్యమని కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బర్ల మానసరెడ్డి తదితరులు ఉన్నారు.



ఎన్నికల ప్రచారంలో కవితారెడ్డి

కేంద్రం నిధులతోనే రాష్ట్రాభివృద్ధి

- ముధోల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావ్‌పటేల్



మాట్లాడుతున్న రామారావ్ పటేల్

కుభీర్: కేంద్రం నిధులు ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఫొటో పెట్టుకొని సీసీరోడ్లు, వైకుంఠధామాలు, రైతువేదికల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టిందని ముధోల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావ్‌పటేల్ అన్నారు. మండలంలోని సిర్పెల్లి తండాలో మంగళవారం బీజేపీని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికే చెందిన వివిధ పార్టీల నాయకులు 50 మంది బీజేపీలో చేరగా.. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాసర జెడ్పీటీసీ వసంత రమేశ్, నాగేష్, వెంకట్రావ్, ఉప్పు దత్తాత్రి, సాయినాథ్, ప్రతాప్‌సింగ్, సాయినాథ్ సింగ్, రాహుల్, కమలేశ్, అజయ్ తదితరులు ఉన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి

కడెం: మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి మంగళవారం కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గభవాని, మండలాధ్యక్షుడు తుమ్మల మల్లేశ్, కన్నాపూర్ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, వాజీద్‌ఖాన్, సలీం, రాజు, ఇస్రూ, ధర్మయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, భూషణం, రాజన్న, చాంద్‌పాషా తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రాద్దుటూరి సతీశ్‌రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, చుంచు భూమన్న, పుల్యానాయక్, నాగన్న, దశరథ్, నాగరాజు, రాజన్న, ఆనంద్, రాజేశ్, శంకర్, లింగన్న, ప్రసాద్, వెంకటేశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



కడెంలో పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నేతలు

సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

భైంసాటౌన్: మారిన ఆహారపు అలవాట్లతో గుండెజబ్బు బాధితులు పెరుగుతున్న నేపథ్యంలో సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని గుండె వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ మోరె అన్నారు. కామారెడ్డికి చెందిన చింతల బాలరాజ్‌గౌడ్ స్మారకార్థం ఆయన కుటుంబసభ్యుడైన నితిన్‌గౌడ్ మంగళవారం పట్టణంలోని గురుకృపా వొకేషనల్ జూనియర్ కళాశాలలో సీపీఆర్ పరికరాలు(బొమ్మలు) విరాళంగా అందజేశారు. కళాశాల డైరెక్టర్ ప్రసన్నరాణి, రామకృష్ణగౌడ్, సాయినాథ్, అధ్యాపకులు ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

లక్ష్మణచాంద: రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే పంట విక్రయించాలని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చామన్‌పెల్లిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏవో ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో ఉమామహేశ్వరి, పవిత్ర, సంతోష్, మహిపాల్‌రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.



కేంద్రం ప్రారంభిస్తున్న ఏవో ప్రవీణ్‌కుమార్

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

ఖానాపూర్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద మంగళవారం ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భూక్య రమేశ్‌నాయక్ మాట్లాడారు. దేశంలోనే ఏఐటీయూసీ మొదటి యూనియన్ అని.. కార్మికచట్టాలను తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. అంతకుముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకుడు భూమేశ్, గంగాధర్, శ్రీను, స్వామి, నాగన్న, చిన్నన్న తదితరులు ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భుక్యా రమేశ్ జెండా ఎగురువేసి మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. కోటయ్య, వెంకటేశ్, రాజం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ఖానాపూర్: జెండా ఆవిష్కరణలో నాయకులు

తానూరులో పోలీసుల కవాతు

తానూరు: అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో తానూరులో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ముధోల్ సీఐ వినోద్ ఆధ్వర్యంలో 50 మంది పోలీసులతో గ్రామంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. కవాతులో ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ బలగాల ఫ్లాగ్ మార్చ్

సర్సాపూర్(జి): ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా మంగళవారం పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

నూతన నియామకం

ఖానాపూర్: బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా శాఖ నిర్ణయించినట్లు పట్టణాధ్యక్షుడు నాయిని సంతోష్ తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణ ప్రధాన కార్యదర్శితోపాటు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మధిరె శ్రీనివాస్ నియమితులయ్యారని పేర్కొన్నారు.

నామినీ వివరాల సేకరణ

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి ఎలేశ్వర్ పరమేశ్వర్ అనే రైతులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఏఈఓ ఉమామహేశ్వరి మంగళవారం రైతు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రైతుబీమాకు సంబంధించిన నామినీ ఆధార్, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసుపుస్తకం వివరాలను సేకరించారు.

పొదుపుతోనే ఆర్థిక అభివృద్ధి

కుంటాల: పొదుపు చేయడం ద్వారానే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కుంటాల టీజీబీ మేనేజర్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మెదన్‌పూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ చంద్రకాంత్ పటేల్, ఫీల్డ్ ఆఫీసర్ విలాస్‌రెడ్డి, క్యాషియర్ ప్రభాకర్, సిబ్బంది విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటేయాలని నేతల ప్రచారం

సారంగపూర్: జిల్లాను అభివృద్ధి పథకంలో నడిపించిన ఇంద్రకరణ్‌రెడ్డినే మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు అన్నారు. మండలంలోని అడెల్లి, అడెల్లితండా, దేవితండా, రవీంద్రనగర్‌తండాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి మురళీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తానూరు: మరోసారి ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న అన్నారు. మంగళవారం మండలంలోని దాగాం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, లక్ష్మణ్, సర్పంచ్ బాలాజీ తదితరులు ఉన్నారు.

తమ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. కేవలం ఎన్నికల సమయంలోనే తాము గుర్తుకొస్తామని మండలంలోని హంగిర్గ గ్రామ యువకులు ప్రచారం చేసేందుకు వచ్చిన కార్యకర్తల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధి చూసి ఓటేయండి

కుంటాల: ముధోల్ ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం దౌనెల్లి, దౌనెల్లితండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, పాపెన్ రాజేశ్వర్, సర్పంచులు హైమద్, ప్రదీప్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, శంకర్‌గౌడ్, జుట్టు మహేందర్, ఖదీర్, సబ్బిడి గజేందర్, రమణ తదితరులు పాల్గొన్నారు.



తానూరు: దాగాంలో కార్యకర్తల ప్రచారం



సోన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

సోన్: మండలకేంద్రంతోపాటు న్యూవెల్మల్ బొప్పారం, పాక్‌పట్ల, మాదాపూర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, కొండా మురళిగౌడ్, భరత్‌గౌడ్, నర్సాగౌడ్, భూమాగౌడ్, రవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గంగయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి నిలదీత

సారంగపూర్: మండలంలోని అడెల్లితండాలో బీఆర్ఎస్ నాయకుడు లఖ్యానాయక్‌ను మంగళవారం తండావాసులు నిలదీశారు. గతంలో అడెల్లితండాలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష ఇస్తానని హామీ ఇచ్చి ఇవ్వకపోవడంపై లఖ్యానాయక్‌పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు గమనించి గ్రామస్తులను సముదాయించడంతో వివాదం సద్దుమణిగింది. ఈ విషయమై పార్టీకి సంబంధం లేదని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు పేర్కొన్నారు.

యాదవ సంఘం మండల కార్యవర్గం



సమావేశమైన సభ్యులు

ఖానాపూర్: మండలంలోని సత్తెన్‌పల్లిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో యాదవ సంఘం మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సంఘం మండలాధ్యక్షుడిగా అల్లి రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి రాజు, ఉపాధ్యక్షులుగా మల్లేష్, శ్రీనివాస్, రమేశ్, కోశాధికారిగా గంగన్న, సలహాదారులుగా రాజేశ్వర్, వెంకటి, రమేశ్, పోశన్న, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా కృష్ణమూర్తి, సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా రవి, నవీన్, రత్నం, ముఖ్య సలహాదారులుగా రాజన్న, చంద్రయ్య, శ్రీను, చంద్రశేఖర్ అనిల్ ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.